








**చిన్ముద్ర** :-

బొటన వేలుని చూపుడు వేలుతో కలిపి మిగతా మూడు వేళ్ళని నిటారుగా వుంచాలి. దీని **అంతరార్థం** ఇప్పుడు చూద్దాం. ఈ చిన్ముద్ర లోనే సృష్టి క్రమం చెప్పుకోవచ్చును.

➡ బొటన వేలు - నిర్గుణం

➡ చూపుడు వేలు - జీవుడు

➡ మధ్య వేలు - సత్వగుణం

➡ ఉంగరం వేలు - రజోగుణం

➡ చిటికెన వేలు - తమో గుణాలకు ప్రతీక.

జీవుడు ' సాధన ' చేస్తేనే నిర్గుణాన్ని చేరతాడు. అనగా చిన్ముద్రలో చూపుడు వేలు బొటన వేలుని తాకాలంటే సాధన చేయాలి కదా!

అట్లే జీవుడు మొదట త్రిగుణాలలో ఏదో ఒక గుణంలో ఉంటాడు. కానీ **త్రిగుణాతీతుడు** (నిర్గుణుడు) కావాలంటే '**సాధన**' తప్ప వేరే మార్గం లేదని ఈ చిన్ముద్ర సూచిస్తుంది.

ఆ సాధన ఏమిటంటే **సమాధి** సాధన, **స్వాధ్యాయ** సాధన, సజ్జన **సాంగత్య** సాధన.